## విధుల్లో సమన్వయం తప్పనిసరి



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



# శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలి



### సిఐ బిల్ల కోటేశ్వర్

**ప్రజాపక్షం/చిగురుమామిడిః** మండలంలో శాంతియుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని చిగురుమామిడి మండల ఎన్నికల బందోబస్తు ఇంచార్జి బిల్ల కోటేశ్వర్‌రావు తెలిపారు. మండలంలో 17 గ్రామాలలో 40 పోలింగ్ బూతులను స్థానిక ఎస్సై బండి రాజేష్‌తో కలిసి పరిశీలించారు. పోలీస్ సిబ్బందికి పోలింగ్‌పై పలు సూచనలు చేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మండలంలో 70 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు పోలింగ్ బూత్‌లలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నియమావళి దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉన్నందున పోలింగ్ స్టేషన్ వద్ద గుమిగూడి ఉండరాదన్నారు. గ్రామాల్లో గుంపులు గుంపులుగా తిరగరాదని, నిబంధనలు ఎవరు అతిక్రమించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ తెలిపారు. ఎన్నికల సంధర్భంగా గ్రామాల్లో మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు.

# 2 కోట్ల 14 లక్షలకు పైగా నగదు జప్తు...

## 2 కోట్ల 8 లక్షలకు పైగా విడుదల...

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు 2 కోట్ల 14 లక్షల 4 వేల 742 రూపాయలను జప్తు చేసి, సరైన ఆధారాలు పరిశీలించి గ్రీవెన్స్ కమిటీ 2 కోట్ల 8 లక్షల 13 వేల 242 రూపాయలను విడుదల చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో* 13 లక్షల 80 వేల 460 రూపాయలు,చెన్నూరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 12 లక్షల 96 వేల 750 రూపాయలు, బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 61 లక్షల 77 వేల 722 , మంచిర్యాల అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 19 లక్షల 5 వేల 20 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించిన గ్రీవెన్స్ కమిటీ పూర్తి స్థాయిలో నగదును విడుదల చేయడం జరిగిందని అన్నారు. రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 33 లక్షల 44 వేల 790 రూపాయలు సీజ్ చేయగా, ఆధారాలను పరిశీలించి 32 లక్షల 14 వేల 790 రూపాయలు, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 47 లక్షల 42 వేల 690 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలను పరిశీలించి 45 లక్షల 42 వేల 690 రూపాయలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 25 లక్షల 57 వేల 310 రూపాయలు జప్తు చేయగా, ఆధారాలు పరిశీలించి 22 లక్షల 95 వేల 810 రూపాయలు నగదును విడుదల చేశామని అన్నారు.సరైన ఆధారాలు సమర్పించని కారణంగా 5 లక్షల 91 వేల 500 రూపాయలు విడుదల చేయలేదని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

### మంత్రి సమక్షంలో

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపిటిసి

**ప్రజాపక్షం/ రామగిరి :** రామగిరి మండలం జల్లారం మాజీ ఎంపీటీసీ భానోత్ చందు మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

గతంలో జల్లారం కాంగ్రెస్ ఎంపీటీసీగా సీనియర్ నాయకుడిగా పని చేశారు. గ్రామ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీలో చేరాగా మళ్లీ తిరిగి చందు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.



### నియోజకవర్గంలో

# 269 పోలింగ్ కేంద్రాలు

### ఎన్నికల సిబ్బందికి ఇవిఎం అప్పగింత

**ప్రజాపక్షం/ధర్మపురి :** ధర్మపురి నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నేడు నిర్వహించనున్న పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల కోసం నిర్వహించనున్న పోలీంగ్‌కు సర్వం సిద్ధం చేశారు. నియోజకవర్గంలోని ధర్మపురి, ధర్మారం, ఎండపెల్లి, వెల్గటూర్, పెగడపల్లి, గొల్లపల్లి, బుగ్గారం మండలాల్లో పోలీంగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశారు. నేడు జరగనున్న పోలీంగ్ కోసం ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి దివాకర ఆధ్వర్యంలో ఎన్నికల సిబ్బందికి ఈవిఎంలను అప్పగించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో మొత్తం 2,30,786 మంది ఓటర్లుండగా వారిలో 1,14,639 పురుషులు కాగా,, 1,16,047 మంది స్త్రీలు, 6గురు థర్డ్ జెండర్లు ఉన్నారు.

**సిబ్బందికి ఈవిఎంలు అప్పగింత**

ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలీంగ్ సిబ్బందికి ఈవిఎంలు, ఫారాలను అప్పగించారు. నియోజకవర్గంలోని 7మండలాల్లో మొత్తం 269 పోలీంగ్ కేంద్రాలలో 79 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. మొత్తం 1155 మంది పోలీంగ్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. వారిలో 269 ప్రిసైడింగ్ అధికారులు, 269 అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు కాగా మిగిలిన వారు ఇతర సిబ్బందిని ఏర్పాటు చేశారు. 269 పోలీంగ్ కేంద్రాలకు వెళ్లుటకు 26 రూట్లను ఎంపిక చేసి 21 మంది మైక్రో పరిశీలకులు, 300 మంది పోలీస్ ప్రత్యేక బలగాలను ఏర్పాటు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు సిబ్బందికి ఈవిఎంలను అప్పగించి వారి వారి గమ్య స్థానాలకు ప్రత్యేక బస్సుల ద్వారా పంపించారు. కార్యక్రమాన్ని కేంద్ర ఎన్నికల పరిశీలకులు రావిస్ గుప్తా పరిశీలించారు.



# అక్రమంగా మట్టి తరలిస్తున్నా పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:** ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామానికి చెందిన చెరువులో కంచె గోవర్ధన్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చెరువులోని మట్టిని గృహాలకు తరలిస్తున్నారు. ఈ విషయమై మండలాధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్‌మెన్ చైర్మన్ బండి మల్లేష్ అన్నారు. కనగర్తి గ్రామానికి చెందిన చెరువులు కుంటలను 2022 నుంచి రెండు సంవత్సరాలుగా దొంగతనంగా చెరువులోని మట్టిని అమ్ముకుంటూ అధికారులను రాజకీయ పార్టీ నాయకులకు ముడుపులు అప్పజెప్పుతూ చెరువులను అన్యాక్రాంతం చేస్తున్నాడని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్లేష్ కోరారు. చర్లలో మట్టి తీసే జెసిబి, ట్రాక్టర్లకు సరైన పత్రాలు లేవని, గ్రామాలలో విచ్చలవిడిగా అక్రమ మట్టి మాఫియా గ్రామాల్లో కొనసాగుతుందని, ప్రతి సంవత్సరం ఎండా కాలం వచ్చిందంటే చెరువులో నీరు ఎండిపోగానే ఈ అక్రమ మట్టి మాఫియాకు తెరతీస్తూ గ్రామంలో ఉన్న చెర్లను నిబంధనలకు విరుద్ధంగా మట్టి తీసి తరలిస్తున్నారన్నారు. ఈ విషయమై తక్షణమే ప్రభుత్వ అధికారులు ఎలాంటి పత్రాలు లేని వాహనాల పట్టుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్లేష్ కోరారు.



# విరంచి స్వాప్నికకు మరో అంతర్జాతీయ మెడల్



**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి విరించి స్వాప్నిక మరో అంతర్జాతీయ పథకం సాధించింది. హాంకాంగ్ దేశంలో జరుగుతున్న ఆసియన్ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ కాంపిటీషన్‌లో శనివారం రాత్రి జరిగిన పోటీల్లో పాల్గొని రజత పథకం కైవసం చేసుకుంది. విరించి స్వాప్నిక గతంలో షార్జాలో జరిగిన ఆసియా యూనివర్సిటి చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొని అంతర్జాతీయ క్రీడాకారిణిలతో పోటీ పడి పలు విభాగాల్లో బంగారు పతకాలు కైవసం చేసుకుంది. పోటీ పడిన ప్రతి వేదికపై విజయ కేతనం ఎగురవేస్తున్న విరించి స్వాప్నికను, ఆమె తల్లిదండ్రులు రంగు వెంకటరమణ శ్రీలతలను, కోచ్ రాజేందర్‌లను పట్టణ వాసులు అభినందిస్తున్నారు.

# వాగేశ్వరి డిగ్రీ,పిజి కళాశాలలో వీడ్కోలు హంగామా

**ప్రజాపక్షం/కరీంనగర్:** కరీంనగర్ పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ,పిజి కళాశాల ఆద్వర్యంలో ఆదివారం నగర శివారులోని ఎస్‌విఆర్ గార్డెన్‌లో 'బాన్ వయోజ్' పేరిట వీడ్కోలు సమావేశం అంగరంగా వైభవంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల కరెస్పాండెంట్ బివిఆర్ గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రత్నగోపాల్ రెడ్డి, హిమవాళి ఎడ్యుకేషనల్ సొసైటీ ఫౌండర్స్ డాక్టర్ రోహిణి, హిమనిలు హాజరయ్యారు. ఈ సంధర్బంగా కళాశాల చైర్మన్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ విధ్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని, విద్య నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలన్నారు. మానసిక స్థైర్యాన్ని మదిలో నింపుకుని విద్యాబుద్ధులతో పాటు ఉన్నత ఆశయాల వైపు అడుగులు వేయాలన్నారు. డాక్టర్ రత్న గోపాల్ రెడ్డి, డాక్టర్ రోహిణి, హిమణిలు మాట్లాడుతూ విధ్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ అవసరమని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. క్రీడారంగంలో రాణించిన విధ్యార్థులను, ఐటి కంపెనీలో ఉద్యోగాలు సాధించిన , ఎన్‌ఎస్‌ఎస్‌లో పాల్గొన్న విధ్యార్థులను అభినందించారు. తదనంతరం ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ సిగ్నేచర్ డేలో పాల్గొని గతంలో జరిగిన సన్నివేశాలను గుర్తు చేసుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సతీష్ గౌడ్, లింగమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ చెన్నమల్ల చైతన్య, ఉమెన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమణ, ఏవో నిజాముద్దీన్, వేదవ్యాస్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విధ్యార్థినులు పాల్గొన్నారు.



# వైభవంగా వెంకటేశ్వరుడి కళ్యాణం

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా జరిగింది. ఆదివారం స్థాపిత మండపారధన, స్థాపిత హోమం స్వామివారి ఎదుర్కొలు, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి కళ్యాణం, అన్నదానం, మహాపూర్ణాహుతి, ఆశీర్వచనం నిర్వహించారు. సాయంత్రం రథ యాత్ర, బలిహరణ, ఉంజల్ సేవ, ఏకాంత సేవ కార్యక్రమాలు ఘనంగా జరిపారు. ఉత్సవ మూర్తులను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవానికి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే కొమిరెడ్డి కరంచంద్, కొమిరెడ్డి విజయ్ ఆజాద్, జువ్వాడి కృష్ణారావు, కల్వకుంట్ల సుజిత్ రావు, కంతి మోహన్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించగా, భక్తులకు అన్నదానాల కార్యక్రమాన్ని మాజీ ఎంపిపి నేరెళ్ల దేవేందర్, సర్పంచ్ నేరెళ్ల హేమలత దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బాసర శ్రావణ్ కుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ నేరెళ్ల ఉపా గజేందర్, ఉపాధ్యాక్షుడు కట్ట హనుమండ్లు గౌడ్, విడిసి సభ్యులు, పాల్గొన్నారు.



# విద్యార్థికి మంత్రి అభినందనలు



**ప్రజాపక్షం/మంథని:** ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినిని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అభినందించి సన్మానించారు. మంథని మండలం మల్లారం గ్రామానికి చెందిన పర్ష సంతోష్‌కుమార్ కోమలత కూతురు మాధురి ఇంటర్మీడియట్ బైపీసీ మొదటి సంవత్సర పరీక్ష ఫలితాల్లో 440మార్కులకు గాను 434మార్కులు సాధించింది. ఆదివారం మంథనిలో మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలువగా ఆమెను అభినందిస్తూ సత్కరించారు. నిరుపేద కుటుంబానికి చెందిన మాధురి పట్టుదలో చదువుకుని మంచి మార్కులు సాధించడం గొప్ప విషయమని, రాబోయే రోజుల్లో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి తోడ్పాటునందించాలని మంత్రి సూచించారు.

# నేత్రపర్వంగా శ్రీ పార్వతి కోటేశ్వరుల కల్యాణం

**ప్రజాపక్షం/వెల్గటూర్:** జగద్గురు ఆది శంకరుల జయంతి పురస్కరించుకుని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల ప్రసిద్ధి గాంచిన శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ పార్వతి కోటేశ్వరుల కళ్యాణం ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు నాగరాజు శర్మ సంజయ్ శర్మల ఆధ్వర్యంలో ని అర్చక బృందం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈవో కాంతా రెడ్డి పట్టువస్త్రాలు తలంబ్రాలు మట్టెలు మంగళ సూత్రాలు తీసుకురాగా వేద బ్రహ్మణుల మంత్రోచ్చరణల, భక్తుల శివనామస్మరణతో మారుమ్రోగంగా శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ ఈవో కాంతా రెడ్డి అన్ని ఏర్పాట్లు చేయించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగరాజు శర్మ, సంజయ్ శర్మలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పంచమిన జగద్గురు ఆది శంకరుల జయంతి సందర్భంగా శ్రీపార్వతి కోటేశ్వర స్వామి కళ్యాణం లోక కళ్యాణం కాంక్షించి జరుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నక్క మౌనిక రవితేజ, ఎంపిటిసి మూగల రాజేశ్వరీ సత్యం, ఆలయ మాజీ చైర్మన్‌లు పదిర నారాయణ రావు, రేగొండ వైకుంఠం, వెంకటాపూర్ తాజా మాజీ సర్పంచ్ రాందేని రమ కోటయ్య, ఆలయ సిబ్బంది లక్ష్మణ్, భక్తులు చుట్టుపక్కల పరిసర ప్రాంత ప్రజలు భక్తులు పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు రేగొండ రామన్న దంపతులు అన్నదానం నిర్వహించారు.



# చిలుకల చిన్నమ్మ అభివృద్ధి కమిటీ ఏర్పాటు....



**ప్రజాపక్షం/ మెట్ పల్లి :** మెట్ పల్లి పట్టణంలో అనుబంధ వెంకట్రావుపేట్ గ్రామంలోని అతి పురాతన ఆలయం చిలుకల చిన్నమ్మ దేవాలయానికి సంబంధించి ఆదివారం అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ వ్యవస్థాపకుడు పసునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇట్టి ప్రాచీన దేవాలయం అభివృద్ధి గూర్చి ఇన్ని రోజులుగా ఎవరూ పట్టించకోలేదని, ఇకనుండి గుడి అభివృద్ధికి సంబంధించి కృషి చేస్తాను అన్నారు. అనంతరం గుడికి వెళ్లే దారిని సూచిస్తూ తయారు చేసిన సూచిక బోర్డుని జాతీయ రహదారిపై ఆయన కోబ్బరికాయ కోట్టి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తుల ప్రసాద్, కోమిరెడ్డి తిరుపతి రెడ్డి, పద్మశాలి సంఘం ఇబ్రహింపట్నం మండల అధ్యక్షుడు చాట్ల గణేష్, నాయకులు రాంపల్లి రఘుపతి, పోతు శ్రీనివాస్, బోడ్డు సుధాకర్, గంట ప్రవీణ్ రావ్, పసునూరి చిన్నయ్య, పిప్పెర శేఖర్, దోంతుల చిన్నయ్య, తదితరులు పాల్గోన్నారు.

# పదిలో 10 జిపిఏ సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండలం గునుకులపల్లి గ్రామానికి చెందిన కొమ్మెర రిషిత రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివి 10 జిపిఏ సాధించినందుకు గాను లక్ష్మి చారిటబుల్ ట్రస్టు, ఇందుర్తి రెడ్డి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం లక్ష్మి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథ్ రెడ్డి , రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంది రాజశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ చిన్నతనంలోనే తల్లిని కోల్పోయి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ నిరుపేద రెడ్డి కుటుంబానికి చెందిన కొమ్మెర రిజిత పదిలో అద్వితీయ ప్రతిభ కనబరిచిందని అభినందించారు. భవిష్యత్తులో మరెంతో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రెడ్డి సంఘం నాయకులు కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, ముచ్చంతల వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు పోతరవేని లింగం, కూన సంతోష్, చెప్పాయల మురళీ కత్తి స్వామి, భరత్ యాదయ్య, చంద్రయ్య తదితరులున్నారు.

# ఉర్సు ఉత్సవాలకు ఆహ్వానం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలం సింగారంలో జరిగే ఉర్సు ఉత్సవాలకు కరీంనగర్ బీఆర్ఎస్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్‌కు ఆహ్వానం అందించారు.ఆదివారం ఎల్లారెడ్డిపేట జడ్పీటీసీ చీటిలక్ష్మణ్‌రావ్ కార్యాలయం వద్ద ఉత్సవాల నిర్వహకులు అజీజ్‌బాయి,అబ్దుల్ మజీద్,ముస్లీం కమిటి నాయకులు పాల్గొన్నారు.



# నేడు కార్మికులకు వేతనంతో కూడిన సెలవు

**ప్రజాపక్షం/జగిత్యాలజిల్లాప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల పోలీంగ్ సందర్భంగా ఈ నెల 13 కార్మికులందరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సురేంద్ర కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఏదైనా వ్యాపారం, వాణిజ్యం, పారిశ్రామిక సంస్థ లేదా ఇతర సంస్థల్లో ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరు ఓటు వేసేందుకు వీలుగా పోలీంగ్ రోజు సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు.

